అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

మదనాపురం: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాపాలన కార్యక్రమం ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందుతాయని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లికార్జున్ వెల్లడించారు. గురువారం ప్రజాపాలన దరఖాస్తులను మండలంలోని గోవిందహళ్లిలో ప్రారంభించారు. తహసీల్దార్ అబ్రహాంలింకన్, ఎంపీడీవో నాగేంద్రం రెండు టీంలుగా ఏర్పడి దరఖాస్తులు స్వీకరించారు. గోవిందహళ్లిలో 143, కొన్నూరు పెద్దతండా 103, శంకరమ్మపేట 52, కొత్తపల్లి 115 దరఖాస్తులు వచ్చాయని అధికారులు వెల్లడించారు.

గోపాల్‌పేట: ఉమ్మడి గోపాల్‌పేట మండలంలో రేవల్లి మండలంలోని శానాయిపల్లిలో దరఖాస్తులు స్వీకరించారు. జిల్లా ఆర్‌అండ్‌బీ శాఖ ఈఈ దేస్యా నాయక్, తహసీల్దార్ లక్ష్మీదేవి, ఎంపీడీఓ సుజాత దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 155 దరఖాస్తులు వచ్చాయని రేవల్లి తహసీల్దార్ తెలిపారు. గోపాల్‌పేట మండలంలో పాటిగడ్డతండా, ఆముదాలకుంట తండా, లక్ష్మీతండా, చాకల్‌పల్లి జీపీలలో దరఖాస్తులు స్వీకరించారు.

చిన్నంబావి: మండలంలోని కాలూరు, చెల్లపాగు, చిన్నంబావిలో మొదటి రోజు దరఖాస్తులను రెవెన్యూ, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది స్వీకరించారు. కాలూరులో ప్రత్యేక అధికారిగా ఎంపీడీఓ రవి నారాయణ, చెల్లపాడులో తహసీల్దార్ ఇక్బాల్ ప్రత్యేకాధికారులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో చిన్నంబావి సర్పంచ్ రంజిత్‌కుమార్, కాలూరు సర్పంచ్ యశోదమ్మ అధికారులు పాల్గొన్నారు.

352 దరఖాస్తులు

పాన్‌గల్: మండలంలో 352 దరఖాస్తులు వచ్చినట్లు మండల ప్రత్యేకాధికారి రహమాన్ తెలిపారు. అన్నారం, అన్నారంతండా, బహదూర్‌గూడెం, బండపల్లి, శాగాపూర్‌తండా, దొండాయిపల్లిలో ప్రజలు దరఖాస్తులు చేసుకున్నారు. మండల ప్రత్యేకాధికారి, తహసీల్దార్, ఎంపీడీఓ, ఎంఈఓ పర్యవేక్షణ చేశారు. శుక్రవారం చింతకుంట, బుసిరెడ్డిపల్లి, చిక్కేపల్లిలో గ్రామ సభలు నిర్వహించనున్నారు.

పెబ్బేరు రూరల్: వనపర్తి మండలం చందాపురం అచ్యుతాపురం, కందిరీగతండా, పెబ్బేరు మండలం జనుంపల్లి, పెంచికలపాడు, ఈర్లదిన్నె, బూడిదపాడు, శ్రీరంగాపురం మండలంలోని కంబాళాపురం, నాగసానిపల్లిలో ప్రజాపాలనలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. వనపర్తి 249, పెబ్బేరు 488, శ్రీరంగాపురం 387 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు.


శానాయిపల్లిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


సూచనలిస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి


వనపర్తి మండలంలో..

పెద్దమందడి (వీపనగండ్ల): మండలంలోని వివిధ గ్రామాలలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో మొదటి రోజు 292 దరఖాస్తులు అందినట్లు తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీఓ కతలప్ప తెలిపారు. కొర్లకుంటలో 70, రంగవరం 78, నాగర్లబండ తండాలో 102, వల్లభాపురంతండాలో 42 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.

కొత్తకోట రూరల్: ప్రజాపాలన కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు పకడ్బందీగా నిర్వహించాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూధన్‌రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలోని 7వ వార్డులో ప్రజలు ఇచ్చే వినతులను ఎమ్మెల్యే స్వీకరించారు. మొదటిరోజు పట్టణ కేంద్రంలో 1,035 దరఖాస్తులు రావడంతో పాటు ఐదు గ్రామాల్లో ప్రజాపాలన వినతులను అధికారులు స్వీకరించారు. నాటవెళ్లిపెద్దతండాలో 102, నాటవెళ్లిలో 227, నిర్వేన్‌లో 189, సత్యహళ్లిలో 117, బూత్కూర్‌లో 169 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు.

అమరచింత: మండలంలోని చంద్రనాయక్‌తండా, చంద్రగడ్‌లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కౌంటర్లను జిల్లా మార్కెటింగ్ మేనేజర్ స్వరన్‌సింగ్ సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తు పత్రాల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రతి ఒక్కరికి ప్రభుత్వమే ఉచితంగా అందించే చర్యలు తీసుకుందన్నారు. మొదటి రోజు చంద్రనాయక్ తండాలో 91, చంద్రగడ్‌లో 253 దరఖాస్తులు అందాయి.

దరఖాస్తుపత్రాల కోసం పాట్లు

పట్టణంలోని పది వార్డులలో ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద కౌంటర్‌కు 30 నుంచి 40 దరఖాస్తుపత్రాలను అందించడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. జిరాక్స్ కాపీలు సైతం చెల్లవని చెబుతుండడంతో అధికారుల తీరుపై పట్టణ ప్రజలు అసహనం వ్యక్తం చేశారు.

ఖిల్లాఘనపురం: మండలంలోని ఆగారం, అల్లమాయపల్లి, కోతులకుంట తండాలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ విజయ్ కుమార్, తహసీల్దార్ పాండు నాయక్, మండల వ్యవసాయ అధికారి మల్లయ్య మాట్లాడుతూ.. ఆగారంలో 72, అల్లమాయపల్లిలో 32, కోతులకుంట తండాలో 47 దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు.

ఆత్మకూరులో 1,459 దరఖాస్తులు

ఆత్మకూర్: మున్సిపాలిటీ వార్డుల్లో 789 దరఖాస్తులు, మేడేపల్లిలో 379, దేవరపల్లిలో 291 దరఖాస్తులు వచ్చాయని, 29న గుంటిపల్లి, తూంపల్లి, 30న కత్తేపల్లి, బాలకిష్టాపూర్, జనవరి 2న మోట్లంపల్లి, రేచింతల, 3న పిన్నంచర్ల, జూరాల, 4న మూలమల్ల, ఆరేపల్లి, 5న తిప్పడంపల్లిలో గ్రామసభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరిస్తామని మండల ప్రత్యేకాధికారి సుబ్బారెడ్డి, తహసీల్దార్ రాజు, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, కమిషనర్ నాగరాజు తెలిపారు. కుటుంబ యజమాని రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు జిరాక్స్ ప్రతులతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.


నిర్వేన్‌లో ..


కొన్నూరుతండాలో ..


చంద్రనాయక్‌తండాలో ..


పాన్‌గల్ మండలం అన్నారంతండాలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు


ఆత్మకూర్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు


వల్లభాపురంతండాలో..


ఆగారంలో దరఖాస్తుల స్వీకరణ

క్లుప్తంగా

అయ్యప్ప దర్శనానికి ఇబ్బందులు కలిగించొద్దు



అమరచింత: శబరిమలలో అయ్యప్ప దర్శనానికి వెళ్తున్న భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, కేరళ ప్రభుత్వం భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చొరవ చూపాలని భక్తులు నరసింహులు, భాస్కర్ గురువారం కోరారు. వెళ్తున్న భక్తులకు వసతులు లేక స్వామివారి దర్శనం చేసుకోకుండానే వెనుతిరిగే పరిస్థితులు ఉన్నాయన్నారు. ఎంతో నియమ నిష్ఠలతో శబరియాత్రకు వెళ్తున్న భక్తులకు మెరుగైన దర్శన సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో అంజన్‌గౌడ్, నరసింహులు గౌడ్ పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులకు క్రీడాపోటీలు



అమరచింత: పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు దేశాయి ప్రకాష్‌రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం క్రీడాపోటీలను నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ అయ్యుబ్‌ఖాన్ వీటిని ప్రారంభించారు. సేవా సమితి అధ్యక్షుడు కలాంపాషా మాట్లాడుతూ కొన్నేళ్లుగా తమ ట్రస్ట్ ద్వార సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. గెలుపొందిన వారికి ప్రకాష్‌రెడ్డి పుట్టినరోజు 31న బహుమతులను అందిస్తున్నట్లు తెలిపారు.

ఇద్దరిపై కేసు నమోదు

ఖిల్లాఘనపురం: మద్యం మత్తులో ఓ వ్యక్తిని దుర్భాషలాడిన ఇద్దరిపై కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మామిడిమాడకు చెందిన షాపురం గోవర్ధన్‌రెడ్డి, కావలి సిద్దు బుధవారం రాత్రి గ్రామానికి చెందిన వెంకటేశ్వర్‌రావు ఇంటికి వెళ్లారు. టీవీ చూస్తున్న వెంకటేశ్వర్‌రావును దుర్భాషలాడి బెదిరించారు. ఈ విషయమై గురువారం వెంకటేశ్వర్‌రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ శ్రీహరి తెలిపారు.

కార్మికుల పక్షాన ఏఐటీయూసీ



ఆత్మకూర్: రాష్ట్రంలో కార్మికుల పక్షాన ఏఐటీయూసీ నిరంతరం పోరాటాలు చేస్తోందని జిల్లా కార్యదర్శి మోష, సీపీఐ మండల కార్యదర్శి రాబర్ట్ అన్నారు. గురువారం పట్టణంలో ఏఐటీయూసీ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి ఎన్నికల్లో సంఘం ఘనవిజయం సాధిండంతో కార్మికుల్లో మరింత భరోసా కలిగిందన్నారు.

దరఖాస్తుపత్రాలు పూర్తిగా ఉచితం: కమిషనర్

ఆత్మకూర్: ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లో భాగంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన దరఖాస్తు పత్రాలను పూర్తిగా ఉచితంగా ఇస్తున్నామని మున్సిపల్ కమిషనర్ నాగరాజు గురువారం ప్రకటనలో తెలిపారు. జిరాక్స్ కేంద్రాల్లో ప్రజాపాలన దరఖాస్తులను రూ.10కి అమ్ముతున్నట్లు తమకు సమాచారం వచ్చిందని, వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణంలో ఏర్పాటు చేసిన కేంద్రాల వద్ద దరఖాస్తు పత్రాలను ఉచితంగా ఇస్తున్నామని ప్రజలు కేవలం ఫొటో, రేషన్‌కార్డు, ఆధార్ కార్డు జిరాక్సు ప్రతులను మాత్రమే తీసుకురావాలని సూచించారు.

పట్టుబడిన వాహనాలకు వేలంపాట

ఆత్మకూర్: ప్రొహిబిషన్, ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో పలు దాడుల్లో పట్టుబడ్డ వాహనాలకు గురువారం జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పట్టణంలో వేలంపాట నిర్వహించారు. రెండు కార్లు, మూడు బైక్‌లకు రూ. 50వేలు ధర నిర్ణయించగా వేలంలో రూ. 1.11లక్షల ఆదాయం సమకూరిందని తెలిపారు. 12 మంది డిపాజిట్లు చెల్లించి వేలంలో పాల్గొన్నారని పేర్కొన్నారు. అక్రమంగా సారా, బెల్లం, నవసాగరం ఇతర నిషేధిత వస్తువులను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సీఐ బాలరాజు, ఎస్‌ఐ వెంకటేష్‌గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.



అద్దె భవనాల్లో కార్యాలయాలు


అద్దె భవనంలో తహసీల్దార్ కార్యాలయం


మండల ప్రజాపరిషత్ కార్యాలయం

చిన్నంబావి: పాలనా సౌలభ్యం కోసం ప్రభుత్వం 2016లో కొత్త జిల్లాలు, మండలాలు ఏర్పాటు చేసింది. ఇప్పటికీ కొత్త మండలాల్లో ప్రభుత్వ కార్యలయాలు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. ఎన్నికల ముందు మండలంలో కొత్తగా తహసీల్దార్ కార్యాలయం భవనం కోసం గత ఎమ్మెల్యే, అధికారులు భూమి పూజచేశారు. మండలంలో అద్దె భవనంలో తహసీల్దార్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడంతో ఇరుకు గదుల్లో విధులను నిర్వహిస్తున్నారు. ఎంపీడీఓ కార్యాలయం సైతం అద్దె భవనంలోనే ఉంది. ప్రతి నెల నిర్వహించే మండల సమావేశానికి స్థలం సరిపోక ప్రజాప్రతినిధులు, అధికారులు ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయ శాఖ కార్యాలయం అద్దె భవనంలోనే కొనసాగుతుండటంతో నిత్యం కార్యాలయానికి వచ్చే రైతుల ఇక్కట్లు పడుతున్నారు. కొంతమేర గ్రామాల్లో రైతువేదికలు ఉండటంతో చాలా వరకు అక్కడే వ్యవసాయధికారులు విధులను నిర్వహిస్తున్నారు.

మంత్రి పైనే ఆశలు..

నియోజకవర్గ మంత్రి జూపల్లి కృష్ణారావుపైనే మండల ప్రజలు భారీ ఆశలు పెట్టుకున్నారు. మండలంలో ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలను నిర్మించి ప్రజలకు, అధికారులకు అన్ని సౌకర్యాలను కల్పిస్తారని ఆశతో ఎదురుచూస్తున్నారు. అదేవిధంగా ఉమ్మడి మండల కేంద్రంగా కొన్ని శాఖలు ఇంకా వీపనగండ్లలోనే ఉండడంతో వాటిని కూడా పూర్తిస్థాయిలో తరలించి మండలప్రజలకు పాలనను మరింత చేరువ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

‘తొలిమెట్టు’పై సమీక్ష

పాన్‌గల్: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల హెచ్‌ఎంలకు తొలిమెట్టు కార్యక్రమంపై గురువారం సమీక్ష నిర్వహించారు. కాంప్లెక్స్ హెచ్‌ఎం విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడారు. పాఠశాలల వారీగా విద్యార్థుల ప్రగతి, పాఠశాలల నిర్వహణ, మధ్యాహ్న భోజనం, ఇతర అంశాలపై చర్చించి పాఠశాలల హెచ్‌ఎంలకు పలు సూచనలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

ఎమ్మార్పీఎస్ కార్యవర్గం ఎన్నిక

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలోని కల్యాణ మండపంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము చెన్నకేశవులు అధ్యక్షతన గురువారం మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, అధికార ప్రతినిధి వెంకటయ్యను ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏడుకొండలు, తూము ఆంజనేయులు, రాములు, దానయ్య తదితరులు పాల్గొన్నారు.

బెల్లం ఊట ధ్వంసం

పెద్దకొత్తపల్లి: మండలంలోని మారేడుమాన్‌దిన్నెతండాలో గురువారం ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. 360 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. 25 కేజీల నవసాగ్రం, 360 కేజీల నల్లబెల్లం స్వాధీనం చేసుకుని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు సీఐ పరమేశ్‌గౌడ్ తెలిపారు. దాడుల్లో సీఐ రామయ్య, ఎస్‌ఐ రాజు, పీసీ మంజుల, మహేష్, దస్తగిరి పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై వినతి

వనపర్తిటౌన్: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు గురువారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఆది మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని తెలిపారు. స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. విద్యారంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో యుగేందర్, మల్లేష్, అవినాష్ పాల్గొన్నారు.

ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు


మదనాపురంలో వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

గోపాల్‌పేట: మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో శివన్న, సత్యశిలారెడ్డి, శేఖర్, పాల్గొన్నారు.

పాన్‌గల్: మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ చౌరస్తాలో మండల అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ హైమావతి, సర్పంచ్ జయరాములుసాగర్, గోవర్ధన్‌సాగర్, రవికుమార్, వెంకటేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: వనపర్తి, పెబ్బేరు, శ్రీరంగాపురం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్‌యాదవ్, రాములుయాదవ్, విజయవర్ధన్‌రెడ్డి, కుమ్మరి గోవిందు, విష్ణు, ఎల్లస్వామి, ఆశన్న తదితరులు పాల్గొన్నారు.


పెద్దమందడి మండల కేంద్రంలో..

మదనాపురం: మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జగదీష్, వడ్డే కృష్ణ, మహదేవన్‌గౌడ్, హనుమాన్‌రావు, రాఘవేందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట రూరల్: మండలంలోని అమడబాకులలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంచిపెట్టారు. పెద్దమందడి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణులు పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

చిన్నంబావి: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించి అనంతరం కేక్ కట్ చేశారు.

వీపనగండ్ల: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీలతారెడ్డి, మండల అధ్యక్షుడు బీరయ్య యాదవ్, ఎత్తం కృష్ణయ్య, రఘునాథ్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, నారాయణరెడ్డి, వెంకట్‌రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అమరచింత: కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకుని పట్టణంలోని రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద పార్టీ జెండాను ఎగురవేశారు. మండల,పట్టణ అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, అరుణ్ కుమార్ శ్రీధర్, రవికాంత్ పాల్గొన్నారు.

ఆత్మకూర్: కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలువేసి నివాళి అర్పించారు. గంగాధర్‌గౌడ్, రహ్మతుల్లా, తులసీరాజ్, పరమేష్, శ్రీనివాసులు, షబ్బీర్, వెంకటన్న, బాలకృష్ణారెడ్డి, శారద ఉన్నారు.

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా తో పాటుగా కమాలోద్దీన్‌పూర్, ఆగారం, సల్కెలాపురం తదితర గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

ప్రజల పక్షాన పోరాటాలు కొనసాగిస్తాం


పార్టీ జెండా ఆవిష్కరణలో నాయకులు

పాన్‌గల్: ప్రజల పక్షాన పోరాటాలు కొనసాగిస్తామని సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, గోపాల్ అన్నారు. పార్టీ ఆవిర్భావ వారోత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని తెల్లరాళ్లపల్లిలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. 99ఏళ్లుగా పేద ప్రజల పక్షాన పోరాడుతున్నామన్నారు. పార్టీ ఇటీవల అసెంబ్లీ ఎన్నికలల్లో కొత్తగూడెం అసెంబ్లీ స్థానాన్ని, సింగరేణి గుర్తింపు ఎన్నికలల్లో విజయం సాధించినట్లు పేర్కొన్నారు. కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేస్తూ సమస్యల పరిష్కారంలో పాల్గొంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో శ్రీరాం, ఉప సర్పంచ్ బాలస్వామి, గోపాల్, చల్మారెడ్డి, శివలీల, బాలస్వామి, హన్మంతు, రాములు, చిన్నయ్య, ఎల్లయ్య, లింగయ్య పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

అమరచింత: కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వికాసత్ భారత్ సంకల్ప యాత్ర కోఆర్డినేటర్ శ్యాంసుందర్ అన్నారు. మండలంలోని నందిమళ్లలో గురువారం కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు వికాసత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. వ్యవసాయ రంగంలో రైతులకు సబ్సిడీలపై యంత్రాలను అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ విజయలక్ష్మి, వైద్యాధికారి రూపశ్రీ, భరత్, పలువురు పాల్గొన్నారు.


నందిమళ్లలో అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఆధార్ కేంద్రానికి బారులు


పాన్‌గల్‌లో కేంద్రం వద్ద గుమికూడిన జనం

పాన్‌గల్: ఆధార్‌కార్డులో మార్పులు, చేర్పులు, కొత్త కార్డులు పొందడం, ఫోన్ నంబర్లు లింకు చేసుకునేందుకు గురువారం మండల కేంద్రంలోని ఆధార్ కేంద్రం, మీ సేవాల వద్ద వివిధ గ్రామాల నుంచి వచ్చిన జనం పెద్ద సంఖ్యలో గుమిగూడారు. ప్రతి అంశానికి ఆధార్‌కార్డు ప్రామాణికం కావడంతో పాటు మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో గుర్తింపు కోసం ఆధార్ కేంద్రాలకు తరలివస్తున్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం, సర్వర్ పనిచేయకపోవడం వంటి సమస్యలతో కేంద్రాల వద్ద గంటల తరబడి వేచిచూడాల్సిన పరిస్థితి నెలకొందని ప్రజలు వాపోతున్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

కొల్లాపూర్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వికాసత్ భారత్ సంకల్ప యాత్ర పోస్టర్లను గురువారం పట్టణంలో ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల గూర్చి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు రామ్మోహన్, ప్రభాకర్, దివాకర్, రమేష్ రాథోడ్ పాల్గొన్నారు.